జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 18 | జులై | 2025 ◆ పేజీలు : 6





# ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కుతున్న గోదావరి



2 లో..

ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఉండవు. ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగం సాగు నీటి కోసం యుద్ధాలు చేయాల్సిన పని లేదు. సాగునీటి కోసం ఆందోళనలు, ఉద్య మాలు చేయాల్సిన పని లేదు. సాగు నీరు వదిలిపెట్టమని కనిపించిన అధికారి కాళ్లు పట్టు కోవాల్సిన పని అసలే లేదు.ఇక పై ఏడాది పొడవునా ఖమ్మం జిల్లాలో ఒక వైపు నుంచి కృష్ణా మరొక వైపు నుంచి గోదావరి జలాలలు ప్రవహించ బోతున్నాయి. ఇప్పటి వరకు బీళ్లుగా పడి ఉన్న భూములు ఇకపై పచ్చని పంటల తో కళకళ లాడబోతున్నాయి. ఖమ్మం జిల్లా కృష్ణా గోదావరి జలాలతో సశ్యశ్యామలం కాబోతోంది. ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలకు శాశ్వత విముక్తి లభించింది.

◆ ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి

75 కోట్ల తో కృష్ణా గోదావరి జలాల అనుసంధానం

75 కోట్లతో లక్షా పాతిక వేల ఎకరాలకు గోదావరి జలాలు

రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఖమ్మం జిల్లాలోకి గోదావరి జలాలు

- 145 కిలో మీటర్లు ప్రవహించి ఖమ్మం జిల్లా చేరుకున్న గోదావరి
- ఎన్నెస్పీ 21 ఎంబీసీ లో 13 కిలోమీటర్లు వెనక్కు పరవళ్లు తొక్కిన గోదావరి
- వైరా రిజర్వాయర్ కు 1500 క్యూసెక్కుల గోదావరి జలాలు
- సంబరాలు చేసుకుంటున్న ఖమ్మం జిల్లా రైతాంగం
- మంత్రి తుమ్మల కు రేవంత్ సర్కార్ కు కృతజ్ఞతలు చెబుతున్న రైతాంగం
- ఖమ్మం జిల్లా రైతందానికి సాగునీటి కష్టాలు ఉండవు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ దృఢ సంకల్పం.
- కుల, మత, రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.
- పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు.
- పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి పాల్గొన్న మంత్రి పొంగులేటి.

**పాలేరు జూలై 17 ప్రజాజ్యోతి:** మహిళల ఆర్థిక సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, ఏ దిశగా దృఢ సంకల్పం తో ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఆవరణలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి పాలేరు నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...

మిగతా 2 లో...



# నూతన గ్రామ పంచాయతీ కార్యాలయంను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



పెనుబల్లి, జూలై 17 (ప్రజా జ్యోతి): పెనుబల్లి మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామంలో గురువారం నూతన గ్రామ పంచాయతీ కార్యాల యం ను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగు లేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభిం చారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొ న్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన అజెండా అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురు వారం ఆయన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,

మిగతా 6 లో...



# నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: స్థానిక నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

మిగతా 6 లో...

# ఖమ్మం జిల్లాలో పరవళ్ళు తొక్కుతున్న గోదావరి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా రైతాంగానికి సాగు నీటి కష్టాలు ఉండవు.ఇకపై ఖమ్మం జిల్లా రైతాంగం సాగు నీటి కోసం యుద్దాలు చేయాల్సిన పని లేదు. సాగునీటి కోసం ఆందోళనలు,ఉద్యమాలు చేయాల్సిన పని లేదు. సాగు నీరు వదిలిపెట్టమని కనిపించిన అధికారి కాళ్లు పట్టుకోవాల్సిన పని అసలే లేదు.ఇక పై ఏడాది పొడవునా ఖమ్మం జిల్లాలో ఒక వైపు నుంచి కృష్ణా మరొక వైపు నుంచి గోదావరి జలాలలు ప్రవహించబోతున్నాయి.ఇప్పటి వరకు బీళ్లుగా పడి ఉన్న భూములు ఇకపై పచ్చని పంటల తో కళకళలాడబోతున్నాయి. ఖమ్మం జిల్లా కృష్ణా గోదావరి జలాలతో సశ్యశ్యామలం కాబోతోంది. ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాలకు శావ్వత విముక్తి లభించింది. ఇంత కాలం చెంతనే గోదావరి ప్రవహిస్తున్నా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా చుక్క నీరు కూడా వ్యవసాయానికి వినియోగించుకోలేదని దుస్థితి ఖమ్మం జిల్లా రైతాంగానిది. ఉత్తుంగ తరంగ ఘోషతో ఉవ్వెత్తున ఎగసిపడుతూ ఖమ్మం జిల్లా ను ఒరుసుకుంటూ వెళుతున్న గోదావరి ని చూస్తూ ఉండటం తప్ప చుక్క నీరు కూడా వినియోగించుకోలేక పోయారు. దశాబ్దాల తరబడి ఖమ్మం జిల్లా రైతాంగం గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారు. గోదావరి జలాలలో పసిడి పంటలు పండించాలని కలలు కంటున్నారు.ఇప్పుడు ఆ కల నిజమయింది.దశాబ్దాల స్వప్నం సాకారమయ్యింది. రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం జిల్లా లో గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. వృధాగా పోతున్న గోదావరి జిలాలను ఒడిసి పట్టి ఖమ్మం జిల్లా రైతాంగాని కి అందించటం కోసం మంత్రి తుమ్మల చేసిన కృషి ఫలించింది. తుమ్మల సంకల్పంతో ఖమ్మం జిల్లా రైతాంగం సాగునీటి కష్టాల కు శావ్వత విముక్తి లభించింది.ఎన్నికల సమయంలో తుమ్మల స్పష్టంగా చెప్పారు.గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా రైతాంగం పాదాలు కడుతానని సీతారామ ప్రాజక్టు ద్వారా గోదావరి జలాలలను ఖమ్మం జిల్లా రైతాంగానికి అందించటం తన జీవిత లక్ష్యమని తుమ్మల చెప్పారు. ఆయన చెప్పిన విధంగా నే నేడు గోదావరి జలాలలు ఖమ్మం జిల్లాలో పరవళ్లు తొక్కుతున్నాయి. జిల్లాలోని బీడు భూములలో గోదావరి జలాలలు పరుగులు పెడుతున్నాయి. కేవలం 75 కోట్ల రూపాయల వ్యయంలో రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా కు తరలించే విధంగా తుమ్మల రాజీవ్ లింక్ కెనాల్ కు రూపకల్పన చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజీవ్ కెనాల్ గురించి వివరించి ఆయను ఒప్పంచారు. ఆతరువాత తుమ్మల సాగు నీటి రంగ నిపుణులతో చర్చిచారు.అధికారులు సంప్రదించారు. తన ఆలోచనలను ఆచరణలో పెట్టారు. గత ఏడాది 13న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జలవనరుల శాఖా మంత్రి ఉతమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్ లింక్ కెనాల్ కు శంఖస్థాపన చేశారు. కేవలం 75 కోట్ల తో రాజీవ్ లింక్ కెనాల్ పనులను పూర్తి చేయించి.రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలలు 145 కిలోమీటర్లు గ్రావిటీ ద్వారా ప్రవహింపజేసి వైరా రిజర్వాయర్ కు తరలించారు. వైరా రిజర్వాయర్ తోపాటు పెనుబల్లి మండలం లంకాసాగర్ ,తల్లాడ, జూలూరుపాడు, ఏన్కూరు, సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి,వేంసూరు మండలాల కు 1800 క్యూసెక్కుల గోదావరి జలాలలను తరలిస్తున్నారు.సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ మోటార్లు ఆన్ అవ్వడం తో రాజీవ్ కెనాల్ లో గోదారమ్మ పరవళ్లతో వైరా రిజర్వాయర్ కు, అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు చేరిన వేళ రైతాంగం గోదారమ్మ కు పూజలు చేస్తూ రేవంత్ సర్కార్ ను మంత్రి తుమ్మల పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆశ్చర్యకరంగా రాజీవ్ లింక్ కెనాల్ నుంచి ఎన్నెస్పీ కెనాల్ లో ప్రవేశించిన గోదావరి జలాలు ఎన్నెస్పీ 21 ఎంబిసీ లో 13 కిలోమీటర్లు వెనక్కి (రివర్స్) లో ప్రయాణించి వైరా రిజర్వాయర్ లో కలుస్తున్నాయి. సీతారామ పంప్ హౌస్ నుంచి 145 కిలోమీటర్లు ప్రవహించిన గోదావరి జలాలు రాజీవ్ కెనాల్ ను ఎన్నెస్పీ 21 మెయిన్ బ్రాంచ్ కెనాల్ వద్ద అనుసంధానం చేశారు. దీంతో గ్రావిటీ పై గోదావరి జలాలు అత్యంత సులువైన మార్గం లో అతి తక్కువ ఖర్చుతో ఖమ్మం జిల్లా లో లక్షా ఇరవై ఐదు వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు తుమ్మల నాగేశ్వరరావు ప్రణాళిక రచించారు. ప్రణాళిక రచించటమే కాదు పనులను ప్రారంభించి శరవేగంగా ఆ పనులు పూర్తి చేసి నేడు రైతాంగానికి గోదావరి జాలాలను అందించారు.కాలువలలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నామని తాము బతికి ఉండగా తమ పంటచేలలో గోదావరి జలాలను చూస్తమను కోలేదని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు తో పాటు రేవంత్ సర్కార్ కు రైతులు కృతజ్ఞతలు చెబుతున్నారు.ఇకపై ఏడాది పాటు సాగర్ ఆయ కట్టు తోపాటు యావత్ ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు సాగునీటి వియోగానికి అందబోతున్నాయి. 365 రోజులు రైతాంగం రెండు పంటలు పండించబోతున్నారు. బీడు భూములన్నీ పచ్చని పంటలతో విరాజిల్లబోతున్నాయి. యావత్ ఖమ్మం జిల్లా సశ్యశ్యామలం కాబోతోంది. తాను రైతాంగానికి ఇచ్చిన మాట కోసం తన ప్రాంతం తన జిల్లా తన రైతాంగం తనను నమ్మకున్న జనం కోసం ఆను రైతాంగానికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం కోసం తుమ్మల అవిశ్రాంతంగా కష్టపడ్డారు.రేయనకా పగలనకా కాలువలపై తిరిగి పనులు పూర్తి చేయించారు. అధికారులను పరుగులు పెట్టించారు.ముఖ్యమంత్రిని ఒప్పించి జిల్లా మంత్రులను,నాయకులను సమన్వయపరచి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మాణం శరవేగంగా పూర్తి చేయించారు. నేడు గోదావరి జలాలు ఖమ్మం జిల్లా బీడు భూములలో నాట్యం చేస్తున్నాయి,పరవళ్లు తొక్కుతున్నాయి .గోదావరి కృష్ణా నదుల అనుసంధానం కోసం నాలుగు దశాబ్దాలుగా భగీరథ ప్రయత్నం చేసిన తుమ్మల నాగేశ్వరరావు ఎట్టకేలకు భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో తన కల సాకారం చేసుకు న్నారు. రాజకీయ ప్రత్యర్థులు ఇంటా బయటా ఇబ్బందులు పెట్టినా ఆరోపణలు చేసినా మౌనంగా భరించి లక్షలాది మంది రైతాంగం కు మేలు చేసేందుకు పట్టుదలతో ముందుకు సాగారు.తుమ్మల చరిత్రలో అపర భగీరథుడు గా నిలిచారు.గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు చేరి కృష్ణా బేసిన్ లో ని సాగర్ ఆయకట్టుకు చేరుకోవటంతో గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం పూర్తియింది.మంత్రి తుమ్మల సంకల్పం నెరవేరించి. ఆయన రాజకీయ లక్ష్యంనెరవేరింది. ఆయన జీవిత ఆశయం పూర్తియింది అన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

పాలేరు నియోజకవర్గంతో తల్లికి కొడుకుకి ఉన్న అవినాభావ సంబంధం నాకు ఉందన్నారు. మీ దీవెనలతో 18 నెలల క్రితం ఇక్కడి నుంచి కనివివి ఎరుగని మెజారిటీ తో నన్ను గెలిపించారన్నారు. రావణాసుర పరిపాలన వద్దు అని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కి అధికారం కట్టబెట్టారన్నారు. పేదోడికి భరోసా ఇవ్వడంలో ఆనాటి ప్రభుత్వం విఫలమైందని, కానీ పేదవాడి పక్షపాతిగా ఈ 18 నెలల నుంచి ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అన్నారు. పేదవాడి పక్షపాతిగా ఎలా నడుచుకుంటున్నమో చెప్పడానికే రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం బెల్ట్ షాపులు పెట్టి ప్రోత్సహిస్తే, మీరు ఎంచుకున్న ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులను ఇచ్చిందని మంత్రి అన్నారు. రెండు రోజుల క్రితమే రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తిలో ప్రారంభించుకున్నామన్నారు. 5 లక్షల 65 వేల కొత్త రేషన్ కార్డులను ఈ ప్రభుత్వం ఇస్తుందని, 16 లక్షల మంది పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆనాటి ప్రభుత్వం పదేళ్ళలో 90 వేల ఇండ్లు మంజూరు చేసి, 60 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసిందని, మిగతా 30 వేలు మొండి గోడలతో అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. అంటే సగటున గడిచిన పదేళ్లలో ఆనాటి ప్రభుత్వం హయంలో ఏడాదికి కేవలం 6 వేల ఇళ్లు మాత్రమే పేదలకు ఇచ్చారన్నారు. ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వంలో మొదటి విడతలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా రాబోవు మూడు విడతల్లోనూ అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, ఎవరూ కూడా ఇల్లు రాలేదని అభద్రతకు లోను కావొద్దన్నారు. పాలేరు నా ఇల్లు ప్రతీ ఒకరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని మంత్రి అన్నారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా పేదవాడు ఐతే చాలు ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలను అందించే బాధ్యత తనదని తెలిపారు. గత ప్రభుత్వం రైతుని రాజు చేస్తామని చెప్పి పదేళ్లలో కేవలం రూ.17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లోనే 20 వేల కోట్లకు పైగా రైతు రుణమాఫీ చేసి





చూపిందన్నారు. రైతు భరోసా ను ఎకరాకు 10 వేల నుండి 12 వేలకు పెంచి, 9 రోజుల్లోనే 9 వేల కోట్లను రైతు ఖాతాల్లో జమ చేసిందన్నారు. సన్నాలకు మద్దతు ధర తోపాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతును రాజు చేసింది. నిరుద్యోగ యువతకు అన్న మాట ప్రకారం 50 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే మరిన్ని ఉద్యోగాలు ఇస్తామని, కేవలం రెండేళ్ల లోనే లక్ష ఉద్యోగాలు ఇస్తామని, ఇలా దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇవ్వలేదని మంత్రి తెలిపారు. హాస్టల్ లలో మెస్ ఛార్జీలు 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచి, పిల్లలకు మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే వంట గ్యాస్ సిలండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు మన ప్రభుత్వం పెంచింద న్నారు. కోటిమ ంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఆర్టీసీ అద్దె బస్సుల బాధ్యత నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇవ్వాలన్నదే మన ప్రభుత్వం ధ్యేయమని తెలిపారు. మహిళా సంఘాల నుంచే ఆడబిడ్డలు ఇందిరమ్మ ఇళ్లు కట్టు కోవడానికి రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాలేరు నియోజక వర్గంలోని 4585 మహిళా సంఘాల కు 5 కోట్ల 62 లక్షల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గత సంవత్సరం మొదలైన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అంచెలంచెలుగా ఎదిగి, ఎన్నో విజయాలు సాధించిందన్నారు. అద్దె ఆర్టీసీ బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, స్త్రీ టీ, షీ రాక్స్ కేంద్రాలు ఎన్నో ఏ ర్పాటయి, మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడి, ఆర్థిక సాధికా రత దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. రుణాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ 14 జూలై న సీఎం తుంగతుర్తి లో ప్రారంభించారన్నారు. జిల్లాలో 19 వేల 400 పై చిలుకు కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు. కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నామన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ గురుకులాల్లోనూ పిల్లలకు సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని 4585 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 62 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, లోన్ భీమా క్రింద 56 మంది సభ్యులకు గాను రూ. 44.90 లక్షల చెక్కును సభ్యుల సంఘాలకు, ప్రమాద భీమా క్రింద 5 గురు సభ్యుల నామినీ ఖాతాల్లో 10 లక్షల చొప్పున 50 లక్షలు అందజేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమం లో డిఆర్డీవో ఎన్.సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గ తహసీల్దార్లు, ఎంపిడివో లు, , మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ





**సత్తుపల్లి జూలై17(ప్రజా జ్యోతి):** పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కాకర్లపల్లి లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రేజర్ల గ్రామం లో గల ప్రాథమిక పాఠశాల ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగాపిల్లల దగ్గరికి వెళ్లి ఎలా చదువుతున్నారు, పాఠాలు మంచిగా అర్థమవుతున్నాయా, ఏమైనా అసౌకర్యాలు ఉన్నాయా, భోజనం బాగుంటుందా, పాఠాలు మంచిగా బోధిస్తున్నారా అంటూ కొంతమంది చిన్నారుల దగ్గరికి వెళ్లి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం విద్యార్థులకు తయారుచేసే భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులతో కలిసి కింద కూర్చొని భోజనం చేశారు. అనంతరం ఎంఈఓ తో కలిసి పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం అడ్మిషన్ ఎలా ఉన్నాయి అని వివరాలు తెలుసుకున్నాక అడ్మిషన్లు పెరిగినాయి అని చెప్పడంతో ఆనందం వ్యక్తం చేసి, ఆయనను అభినందించారు. ఆమె వెంట ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఎంపీఓ కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## నాట్లు వేస్తూ...అవగాహన కల్పిస్తూ...

- రైతులకు, కూలీలకు మెళుకువలు వివరిస్తున్న ఏఈవో



**నేలకొండపల్లి, జూలై 17 ప్రజా జ్యోతి :** మండలం లోని కట్టుకాసారాం గ్రామం లో వ్యవసాయ విస్తీరణాధికారి (ఏఈవో) బీ.శిరీష రైతులకు, కూలీలకు అవగాహన కల్పిస్తు వారితో మమైకమై...వారికి అవగాహన కల్పిస్తున్నారు. గురువారం కట్టుకాచారం గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలలో పర్యటించారు. కూలీలతో కలిసి నాట్లు వేశారు. నాట్లు వేసే పద్దతిని వివరించారు. నాటు ఎదుగుదలకు, కలుపు నివారణ కు అవసరమైన పద్దతులను కూలీలకు వివరించారు. అదే విధంగా వరి సాగులో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు అనుసరించాల్సిన పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడారు...తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలంటే నూతన పద్ధతులు పాటించాలని సూచించారు. విచక్షణ రహితంగా మందులు పిచికారి చేయకూడదని అన్నారు. కూలీల కొరత ను అధిగమించేందుకు అలాగే ఖర్చును తగ్గించుకునేందుకు వెదజల్లే మరియు డ్రమ్ సీడర్ పద్ధతలును రైతులు అవలంభించాలని సూచించారు.

## అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు పంపిణీ

- సిడిపిఓ... మెహర్ ఉన్నీసా



**సత్తుపల్లి జూలై17(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలోని చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందజేసే క్రమంలో, అంగన్వాడి వచ్చే చిన్నారులకు ఏకరూప దుస్తులు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో గురువారం సత్తుపల్లి సిడిపిఓ మెహర్ ఉన్నీసా మండల పరిధిలోని రేగళ్లపాడు గ్రామంలో గల అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. 10 మంది బాలురు, 10 మంది బాలికలకు ఈ దుస్తులను ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చిన్నారులను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని, ప్రభుత్వం అందించే పౌష్టికరమైన ఆహారం తల్లి, పిల్లలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలింతలకు ప్రతిరోజు ఒక స్పూన్ మునగాకు పొడి అందించాలని తెలపగా, అక్కడ సెంటర్లో మునగాకు పొడి తయారు చేసి గర్భిణీలకు భోజనాన్ని అందజేశారు. మునగాకు పొడిని, దానివల్ల ఉపయోగాలను క్షుణ్ణంగా తెలియజేశారు. సూపర్వైజర్ రజిని, టీచర్ నాగేశ్వరి, ఆయా, చిన్నారులు ఉన్నారు.

## రంగమ్మకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**తల్లాడ, జులై 17 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని గంగదేవిపాడు సొసైటీ అధ్యక్షులు తూము భద్రయ్య, నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు మాతృమూర్తి రంగమ్మ మొదటి సంవత్సరికం గురువారం గ్రామం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణరావు, పాసంగులపాటి లక్ష్మీనారాయణ , వేమిరెడ్డి సీతారామరెడ్డి, చిట్టా నాగేశ్వరావు, అడపా వెంకన్న, అత్తులూరి శ్రీనివాసరావు, తమ్మినేని పాపారావు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాస్టర్లకు అందించాలి

- టీసీసీరాష్ట్ర అధ్యక్షులు ఎం.సుదర్శనం





**తల్లాడ, జులై 17 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ సమావేశం చండ్రు పట్ల గ్రామంలో బేతేస్తా ప్రార్థన మందిరంలో గురువారం పాస్టర్ త్రిత్వం ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ ఎండి సుదర్శన్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాస్టర్లకు అందించాలని కోరారు. క్రైస్తవ సోదరులందరూ ఐక్యంగా ఉండి హక్కులు సాధనకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో రాష్ట్ర కన్వీనర్ ఎం నిరీక్షణ రావు, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎం వెంకటేశ్వరావు, కల్లూరు డివిజన్ మహిళా అధ్యక్షురాలు కరుణామ్మ, తల్లాడ మండల అధ్యక్షులు ఇశ్రాయేలు, పెనుబల్లి మండలం అధ్యక్షులు డేవిడ్ ఫాల్, కల్లూరు మండ ల అధ్యక్షులు వేణుబాబు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి 38 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించిన ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు గంటా నరేష్ కుమార్ కుటుంబానికి యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్ తో వచ్చే ప్రయోజనాలు, ప్రమాద బీమా సొమ్ము 38 లక్షల రూపాయల చెక్కును ఆయన భార్య నాగరాణికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ సురేష్, హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు.బంక శ్రీను, ఇ వెంకటేశ్వర్లు,డి రవిబాబు, సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండల సిపిఐ నూతన కమిటీ ఎన్నిక

- సిపిఐ మండల కార్యదర్శిగా: కొమ్మినేని సుధాకర్



**పెనుబల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి ):** పెనుబల్లి మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 9వ మండల మహాసభ జరిగింది. ఈ మహాసభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ప్రజా సమస్యలపై మండల మహాసభలో చర్చించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా కొమ్మినేని సుధాకర్ ను మరోసారి ఎన్నుకోవడం జరిగింది. సహాయ కార్యదర్శులుగా చిల్లిముంత ముత్తారావు, సరియం నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులుగా పొదిల భాస్కరరావు, లక్ష్మణరావు, పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య, సవలం సునీత, వట్టం శ్రీను, పైదా వెంకటేష్ కమిటీ సభ్యులుగా మంచాల కుటుంబరావు, పైదా కిరణ్, కారం రాములు, పద్దం లక్ష్మి, పద్దం దేవి, పుల్లయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ సిపిఐ మండల కార్యదర్శిగా మరోసారి అవకాశం కల్పించినందుకు పార్టీ సభ్యులకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభల జయప్రదానికి ప్రతినిధులు తరలి వెళ్తారని జిల్లా స్థాయిలో సమస్యలపై ఈ మహాసభలో చర్చ జరుగుతుందని తెలియజేశారు. మహాసభలు విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మల్లూరు కుటుంబానికి సీపీఎం నేతలు పరామర్శ



**సత్తుపల్లి జూలై17(ప్రజా జ్యోతి ):** సీపీఎం అనుబంధ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, ఓ పత్రిక జర్నలిస్ట్, తెలుగుదేశం సీనియర్ నేత మల్లూరు మోహన్ రావు ల తండ్రి మల్లూరు వెంకట సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి పట్టణ సీపీఎం కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, డివిజన్ నాయకులు రావుల రాజబాబు, పాకలపాటి ఝాన్సీ, మోరంపూడి వెంకటరావు లు గురువా రం సత్తుపల్లి పట్టణంలోని విద్యానగర్ రోడ్డు లో గల మల్లూరు నివాస గృహం లో చంద్రశేఖర్, మోహన్ రావు లను వారి తల్లి పద్మావతి ను పరామ ర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



**నేలకొండపల్లి, జూలై 17 ప్రజా జ్యోతి :** మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. కూసుమంచిలో జరిగే మహిళా శక్తి సంబరాలకు మండలం నుంచి తరలివెళ్తున్న మహిళల ర్యాలీ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం అందించే రుణాలతో ఆర్థికాస్వాలంభన తో ముందుకు సాగాలని 'సూచించారు. ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. జిల్లాలోనే మండలం సమాఖ్య సంఘాలు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఐకేపీ ఏపీవో రాయల శ్రీనివాసరావు, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఐకేపీ సీసీ లు పెద్దపాక వెంకటేశ్వరరావు, మధర్ థెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు కుక్కల సంధ్య. గ్రామ దీపికలు, గ్రామ –సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## సైకియాట్రిస్ట్ పోస్ట్, సపోర్ట్ ఇంజనీర్స్ పోస్ట్ ల సెలక్షన్ లిస్ట్ జిల్లా వెబ్ సైట్ లో సిద్ధం

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో జాతీయ ఆరోగ్యమిషన్ విభాగంలో తాత్కాలిక అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సైకియాట్రిస్ట్ పో స్ట్, సపోర్ట్ ఇంజనీర్స్ పోస్ట ల కోసం గతంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సెలక్షన్ లిస్టులు జిల్లా వెబ్సైటు https: //khammam.telangana.gov.in లో పెట్టడం జరిగింది. అభ్యర్థులు సెల క్షన్ లిస్టులో ఏమైనా అభ్యంతరాలు వుంటే, అభ్యర్థులు 18.07.2025 ఉదయం 10.30 గం.ల నుండి 20.07.2025, సా. 5 గం.వరకు, అప్లికేషన్ తో పాటు సంబంధిత డాక్యు మెంట్ ప్రూఫ్ లు జతపరచి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, ఖమ్మంలో సమర్పించగలరని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు.

## ఖమ్మం మున్సిపల్ 100 రోజుల కార్యచరణ ప్రణాళిక





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 1,5,9,16,20,29,31,33,37, 53వ డివిజన్లలో వివిధ పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డుల శుభ్రపరిచే కార్యక్రమం, డ్రైన్ల శుభ్రత, ముళ్ళ మొక్కలు తొలగింపు, కొత్త మొక్కలు నాటడం, నాళాల శుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నిషేధం, కంపోస్టింగ్, సి అండ్ డి వేస్ట్, మౌసమీ వ్యాధులు, వాటి నివారణ చిట్కాలు ప్రజలకు పరిశుభ్రత పౌర బాధ్యతలపై ప్రచార కార్యక్రమాలు ఈ కార్యక్రమాల లక్ష్యం ప్రజారోగ్యం మెరుగుపరచడం, పర్యావరణ అనుకూలతను ప్రోత్సహించడం, పౌరులలో బాధ్యతాయుతమైన మానసికతను పెంపొందించడం జరిగింది.

## త్రివేణీలో బాల బాలికలకు సురక్షితమైన వ్యవస్థల మీద అవగాహన సదస్సు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక బాల బాలికలకు అన్ని రంగాలలో సురక్షితమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి అందించాలని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్ది చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక వైరా రోడ్ నందు గల త్రివేణి స్కూల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పిల్లలు అంతర్జాలని వినియోగించడం తప్పనిసరి అయిందని అన్నారు కానీ వాటిని పిల్లలు సరైన రీతిలో వినియోగించి చదువుకు భవిష్యత్తుకు తోడ్పడేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉపాధ్యాయులపై ఉందన్నారు. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేయడం ద్వారా బాలలు నిరంతరం అంతర్జాలంలో వేధింపులకు గురై మానసిక శోభ అనుభవిస్తున్నారని అలాంటి వారందరికీ మనము తోడ్పాటునందించాలని కోరారు. ఇన్స్టాగ్రామ్ లో పరిచయమైన ఒక వ్యక్తి కోసం రాజస్థాన్ నుంచి ఖమ్మం వచ్చిన బాలిక కేసును సోదాహరణంగా వివరించి ఇలాంటివి జరగకుండా మన జిల్లాలో బాలలందరినీ సురక్షితంగా ఉంచడానికి ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా ఉండాలన్నారు. సైబర్ సెల్ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆన్లైన్ నేరాలు రోజు రోజుకి రెట్టింపు సంఖ్యలో నమోదు అవుతున్నాయని మన ఫోన్ లకు వచ్చే అనవసరమైన మెసేజ్లను లింకులను తెరవద్దని పొరపాటున తెరిస్తే మన వ్యక్తిగత వివరాలతో పాటు అకౌంట్లో డబ్బు కూడా మాయమవుతుందని సైబర్ నేరగాళ్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఈమెయిల్స్ ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్ ల ద్వారా రకరకాల లింకులను పంపుతూ అమాయకులను ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరం జరిగినట్టు గుర్తిస్తే గంటలోపు 1930 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు గోల్డెన్ అవర్ లో ఫిర్యాదు చేయడం ద్వారా సాధ్యమైనంత త్వరగా డబ్బును తిరిగి పొందవచ్చు అన్నారు. స్కోప్ ఆర్ది డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ మాట్లాడుతూ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో అంతర్జాలంలో బాలలు సురక్షితంగా ఏ విధంగా ఉండాలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు జిల్లాలోని బాలలు ఎటువంటి వేధింపులకు గురి కాకుండా అవగాహన కల్పిస్తూ సంబంధిత శాఖల ద్వారా సహాయాన్ని పొందేలా చూస్తున్నామని తెలిపారు బాలల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్ది డైరెక్టర్ ఎంఎల్ ప్రసాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రమీల కోఆర్డినేటర్ లక్ష్మీ సుజాత, త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లాడలో మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**తల్లాడ, జులై 17 ( ప్రజా జ్యోతి ) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. సత్తుపల్లి లో ఓ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళుతున్న మంత్రి తుమ్మలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తల్లాడలో స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. పంటల ఎండిపోతున్న నేపథ్యంలో సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగర్ జలాలు మండలానికి రప్పించి పంటలను కాపాడిన సందర్భంగా మంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో స్వాగతం పనికి సన్మానించారు. జై తుమ్మల.. జై జై తుమ్మల అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్, దగ్గుల రఘుపతి రెడ్డి, కాపా సుధాకర్, గణేశుల రవి, పాల్గొన్నారు.

## ఔదార్యం చాటిన రేషన్ డీలర్ భాస్కర్ రెడ్డి

- సొంత డబ్బులతో రహదారిలో గుంతలు పూడ్చిన మనసున్న మనిషి



**కల్లూరు, జూలై 17 (ప్రజా జ్యోతి):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పల బంధం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ జిల్లెల్ల భాస్కర్ రెడ్డి గ్రామంలోని ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలు, వర్షం వల్ల నీటి నిల్వలు ఉండటంతో ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాన్ని గమనించారు. ఇది చూస్తూ ఊరుకోలేక, తనవంతు గా దాదాపు రూ.5,000 ఖర్చుచేసి 10 ట్రిప్పుల మొరంను గ్రామానికి తెప్పించి గుంతలను పూడిపించాడు. ఈ పనిని గ్రామస్తుల సహకారంతో పూర్తిచేసిన ఆయన "నా ఊరు, నా బాధ్యత" అనే తత్వాన్ని ప్రదర్శించారు. ప్రస్తుతం 'నా ఇల్లు, నా కుటుంబం' అనే దృక్కోణం ఎక్కువగా కనిపిస్తున్న ఈ రోజుల్లో, తన సంపాదనలో నుంచి ఊరికి ఖర్చు చేయడం భాస్కర్ రెడ్డి ఔదార్యానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామస్థులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఇలాంటి మనుషులే సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు అని ప్రశంసలు కురిపించారు.

## స్వామినాథన్ కమిటీ సిఫార్సులు పాటించని పాలకులు

- సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితేనే ఉభయజిల్లాలు సస్యశ్యామలం




**పెనుబల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి):** రైతాంగ ఆత్మహత్యలు, రైతు సమస్యల పరిష్కారం కోసం నాటి కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిటీ ఏర్పాటు చేసిందని కమిటీ సిఫార్సులు పాలకులు బుట్ట దాఖలు చేశారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. పెనుబల్లి మండల రైతు సంఘం ఆరో మహాసభ గురువారం రైతు సంఘం మండల అధ్యక్షుడు అరుణ ప్రతాప్ అధ్యక్షతన కారాయిగూడెం గ్రామంలో జరిగింది. జిల్లా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బొంతు రాంబాబు, మాది నేని రమేష్ హాజరై ప్రసంగించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, వ్యవసాయ రం గంపై ప్రభుత్వ ప్రోత్సాహం లేక రైతులు ఆర్థికంగా దివాలా తీస్తున్నారన్నారు. ఇతర దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతిచేసుకుంటే, భారతదేశం లో రైతులు పండించిన ఉత్పత్తులు ధర లేక మరింత సంక్షోభంలో రైతాంగం కూరుకు పోతుందన్నారు. అమెరికా వంటి సంపన్నదేశాల్లో వ్యవసాయానికి పూర్తి సబ్సిడీ ఇచ్చి వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పా టు, సాంకేతిక పరిజ్ఞానంతో రైతులకు సబ్సిడీ ఇస్తుండగా మన దేశంలో, భిన్నం గా వ్యవసాయాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసింది అన్నారు. రాష్ట్రంలో మంత్రి తుమ్మల ఆహార ధాన్యాల వ్యవసాయ ఉత్పత్తులకు బదులుగా పామాయిల్ సాగు చేయాలని రైతులను ప్రోత్సహించడం వల్ల భవిష్యత్తులో ఆహార ధాన్యా లు నిల్వలో ప్రక్కదేశాలపై ఆధార పడాల్సి వస్తుందని ఇక్కడ పండించిన పామా యిల్ కూడా ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు నిర్మా ణం కొరకు నిధులు కేటాయింపులు వైఫల్యం చెందుతున్నారని ప్రాజెక్టు పూర్తి స్థా యిలో నిర్మాణం జరిగితేనే ఉభయ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని అన్నారు.

# నిరంతరంగా పే బ్యాక్ సొసైటీ సేవలు కొనసాగింపు

- టి.ఎన్.జి.ఓస్ కేంద్ర సంఘం కార్యదర్శి జయపాల్ విజయకుమార్
- మద్రాస్ ఐ.ఐ.టి లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆర్థిక చేయుతనందించి సన్మానించిన పే బ్యాక్ సొసైటీ సభ్యులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మంలోని టి ఎన్ జీ ఓస్ ఫంక్షన్ హాల్లో పే బ్యాక్ సొసైటీ అత్యవసర సమావేశం జరిగింది.ముఖ్యతిదిగా ఎస్ సి కార్పొరేషన్ రిటైర్డ్ ఈ డి దామళ్ళ సరవయ్య పాల్గొన్నారు . ఈ సందర్భంగా పే బ్యాక్ సొసైటీ జిల్లాలో నిర్వహిస్తున్న సేవలను కొనియాడారు.పేద ఆర్థిక స్తోమత లేని ఎంపిక చేసిన కుటుంబాలకు చేయుతనందించాలని లక్ష్యంతో పనిచేయడం అభినందనీయం అన్నారు.వ్యవస్థలో పేదలకు సహాయం చేయాలానే సుగుణాన్ని అలవార్చుకోవాలని కోరారు.సొసైటీ నాయకులు జంగం లక్ష్మణ్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యకమంలో టి ఎన్ జి ఓస్ కేంద్ర కార్యావర్గంలో కార్యదర్శి గా ఎన్నికైన జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్ తో పాటు ఐ.ఐ.టి లో ర్యాంక్ సాధించిన లింగాల ఆదర్శ్ , పెరుమాళ్లపల్లి సుమాంజలి విద్యార్థులను సత్కరించి,నిరుపేద విద్యార్థిని సుమాంజలి కి 25,000/- , లింగాల ఆదర్శ్ కు 10,000/- మొత్తం 35,000 రూపాయల నగదును పే బ్యాక్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయటం జరిగింది .అలాగే పే బ్యాక్ సొసైటీ నాయకులు చిలకబత్తిని కనకయ్యలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మద్రాస్ ఐఐటి లో సీటు సంపాదించిన పెరుమాళ్ళ సుమాంజలి ,లింగాల ఆదర్శ్ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి తల్లి తండ్రులకు మరియు మనమెచ్చిన సమాజానికి తప్పకుండా సేవలు అందించాలని కోరారు . నేడు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సంవత్సరాలుగా సొసైటీ చేస్తున్న సేవలను గుర్తుంచుకొని తిరిగి మరల మీ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ కి పోటీ చేస్తున్న అడ్వకేట్ మర్రి ప్రకాష్ , రెంటాల ఆనంద్ , కందుల విజయ్,అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లింగాల రవికుమార్ , వరదా నర్సింహారావు , పెరుమాళ్ళ శ్రీనివాస్ , సీనియర్ జర్నలిస్టులు దామల్ల సత్యం , పప్పుల వేణు గోపాల్ , బాబురావు , పాగా యోనా , సొసైటీ సభ్యులు మోహన్ రావు , సాయిబాబు ,రాములు ,గోవింద్ , కృష్ణ రామారావు తదితరులు పాల్గొన్నారు .

## అంతర్గత రోడ్లకు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి

- భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





**బోనకల్,జులై 17,(ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని పలు గ్రామాలకు ఎస్సీ సబ్ ప్లాన్ కింద నిధులు మంజూరు చేయడం జరిగిందని టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావుతెలిపారు.రావి నూతల గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద కోటి అరవై రెండు లక్షలు,చిరునోముల గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద కోటి డెబ్బై రెండు లక్షలు, తూటికుంట్ల గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ కింద అరవై ఆరు లక్షల రూపాయల నిధులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసినట్లు నాయకులు తెలిపారు. నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి మధిర ఆత్మ కమిటీ డైరెక్టర్ కర్నాటి రామ కో టేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ,కాంగ్రెస్ నాయ కులు మైనేని నారాయణ, పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## లింగాల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా దేవరపల్లి వెంకటేశ్వరరావు

- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక
- పార్టీ బలోపేతానికి కార్యకర్తల సంకల్పం



**కల్లూరు, జులై 17 (ప్రజా జ్యోతి ):**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఆదేశాల మేరకు,ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని లింగాల గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీ ఏర్పాటు కార్యక్రమం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, తక్కెళ్ళ పార్టీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కమిటీలో అధ్యక్షుడిగా దేవరపల్లి వెంకటేశ్వరరావు (డీవీఆర్),ఉపాధ్యక్షులుగా ఎం. సురేష్,కార్యదర్శిగా డి. భాస్కరరావు,సహాయ కార్యదర్శిగా ఎం. కరుణాకర్ రావు,15 మంది కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర నాయకులు డా. దయానంద్, మండల నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా పనిచేస్తాము. ఇందిరమ్మ రాజ్యంలో అందుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి మంగపతి,మద్దినేని లోకేష్, మట్టూరి రామారావు, మోహన్ రావు,దేవరపల్లి శ్రీను, మద్దినేని గోపాలరావు, మట్టూరి వెంకట్రావు,మునిగంటి బాబు,తాళ్ల వెంకటేశ్వరరావు,బిరవల్లి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

- తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు



**తల్లాడ, జులై 17 ( ప్రజా జ్యోతి):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ముస్లిం, గౌడాస్ బజార్ ఉచిత షుగర్, బిపి, పల్స్, నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 60 మందికి పరీక్షలు నిర్వహించారు. జరిగింది. అనంతరం అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండేవిధంగా ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధులను కనుక్కొని వారికి చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డి సి దగ్గులరాజశేఖర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో పాల్గొన్న పీసీసీ సభ్యులు





**బోనకల్, జులై 17,(ప్రజాజ్యోతి):** మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇళ్లు శంకుస్థాపన కార్యక్రమానికి మధిర నియోజకవర్గం పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో క్షేత్ర పర్యటన చేసి యంగల ఆనందరావు, ప్రభాకర్ రావు ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన ఆకాంక్షించారు, అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వము ఇల్లు మంజూరు చేస్తుందని ఎవరూ నిరాశ చెందవద్దని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ యంగల దయామణి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ యంగల రవి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు యంగల కృష్ణారావు, ఆనందరావు, ప్రభాకర్ రావు, సురేష్, పృధ్వి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన తీజ్ సంబరాలు



**నేలకొండపల్లి, జులై 17ప్రజా జ్యోతి :**మండలంలోని మంగాపురం తండా లో గురువారం తీజ్ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బంజారా,లంబాడి సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగ సందర్భంగా అంబరాన్ని అంటేలా సంబురాలు చేశారు. మేళతాళాలతో, డప్పు, వాయిద్యాలతో వేడుక గా చేశారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకున్నా రు. ము గింపు సందర్భంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మొక్కలు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ భూక్య సుధాకర్, రామ్ చందు నాయ క్, మల్లికార్జున్, కోటేశ్వరరావు, బాలాజీ నాయక్, సీత నాయక్ ,గోబ్రియా, కోటేశ్వరావు, శంకర్ నాయక్, శ్రీను తేజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో శబ్ద కాలుష్యంను అరికట్టాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రతిరోజు వీధుల్లో చిరు వ్యాపారస్తులు మైకులు పెట్టి శబ్ద కాలుష్యం తో ప్రజలను ఇబ్బంది పెడుతూ తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నా రు.గతంలో కూరగాయలు పండ్లు పూలు , పాత ఇనుప సామాన్లు, పాత పుస్తకాలు, చిక్కు వెంట్రుకలు తదితర వీధి వ్యాపారస్తులు వ్యాపారం చేయాలం టే తమ నోటి తో బిగ్గరగా లయబద్ధంగా కేకలుతో అరుస్తూ తమ వస్తువులను అమ్ముకొని వ్యాపారం కొనసాగించేవారు . అలా కాకుండా కరోనా వచ్చిన కాలంలో మైకులను ఉపయో గించి వ్యాపారం చేయడం ప్రారంభించి అదే పద్ధతిలో రణగొణ ధ్వనుల మధ్య మైకులును ఇప్పటికీ ఉపయోగిస్తూ శబ్ద కాలుష్యం చేస్తూ ఉదయం నుండి సా యంత్రం వరకు వివిధ వ్యాపారస్తులు ఇదే పద్ధతిలో ఉండటం వలన ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు ప్రజలు వాపోతున్నారు . కనుక సంబం ధిత అధికారులు స్పందించి శబ్ద కాలుష్యం చేసే వ్యాపారస్తుల పై దృష్టి పెట్టి వారు ఉపయోగించే మైకుల భారీ శబ్దాలపై తక్షణమే స్పందించి శబ్ద కాలుష్యంను అరికట్టాలని ప్రజలు అధికారులని కోరుకుంటున్నారు.

## నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి



(మొదటి పేజీ తరువాయి...)

అన్నారు.మంత్రివర్యులు గురువారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 37వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు రూ. 175 లక్షలతో రైల్వే స్టేషన్ దగ్గర్లో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలం లో పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా తమ వంతు సహకారం అందించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు పెద్ద ఎత్తున నాటి, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. రోడ్ల వెడల్పు తో ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా,కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు,ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి...)

అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా, స్థానిక అధికారులు తో కలిసి పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన కొత్త గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తోందని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రతి పేదవాడి సొంతం అయ్యేలా ఉగాది నుండి సన్న బియ్యం పథకాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తూ, మొదటి విడతలో రూ. 22,500 కోట్లతో 4.5



లక్షల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అధైర్యపడాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

### రైతులకు బలమైన తోడు:

సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా పథకంలో పెట్టుబడి సాయం ఎకరాకు రూ. 10,000 నుంచి రూ. 12,000కు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు.

### ప్రజల మద్దతు అవసరం:

ప్రతి అనేక పథకాలు ప్రజలకు అందిస్తూ, ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయని, అందుకు ప్రజలు, రైతులు, మహి ళలు ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసిన ప్రభుత్వం, సత్తుపల్లి నియోజకవర్గానికి అదనంగా 1,500 ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. మహిళలకు



ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భీమా, రైతు భరోసా, సన్న వడ్లకు మద్దతు ధరతో బోనస్ లాంటి పథకాలు పారదర్శకంగా అర్హులైన వారికి అందుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, తహసీల్దార్ నారాయణ మూర్తి, ఎంపీడీవో అన్నపూర్ణ, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదేళ్లపాటు పందికొక్కులా దోచుకుతిన్నారు... మంత్రి పొంగులేటి

- మహిళలు ఆత్మ గౌరవంతో జీవించాలని సీఎం లక్ష్యం....కాంగ్రెస్ అంటేనే కరెంటు ఫ్రీ.
- సన్న బియ్యంతో పేదోడికి బుక్కెడు బువ్వ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే.
- అభివృద్ధి చేయటం చేతకాక విమర్శలు... మంత్రి పొంగులేటి.
- మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి.

**సత్తుపల్లి జూలై17 ప్రజా జ్యోతి :** మహిళ శక్తి సంబరాలను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో గురువారం వేంసూర్ రోడ్ లో గల రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీజ,శాసన సభ్యురాలు రాగమయి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తెలంగాణ జాతీయ గీతంతో సంబరాలను



ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా సంబరాలకు అనేకమంది మహిళలు కదం తొక్కారని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ప్రతి నిరుపేద కాంగ్రెస్ ప్రభుత్వంలోని అభివృద్ధి చెందాలని అన్నారు. మహిళ సమైక్యలకు పొదుపు చేయటవలన, కుటుంబం ఆర్థిక పరంగా, అభివృద్ధిలో ఉంటుందని, డ్వాక్రా మహిళలకు అనేక పథకాలను రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని, పావలా వడ్డీ రుణాలు, బస్సులు, క్యాంటిన్లు,మాల్ లు,భీమా వంటి బృహత్తర పథకాలను మహిళలు ఆర్థికంగా అభివృద్ధిలో ఉండేందుకు దోహద పడుతుందని తెలియజేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లు పరిపాలించి పందికొక్కులా దోచుకుతిన్నారని, 18 నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఉచిత బస్ ప్రయాణాన్ని మహిళలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. పదేళ్ల పాలనలో సన్న బియ్యం ఎందుకు ఇవ్వలేదని,డబల్ బెడ్ రూములు రాష్ట్రం మొత్తంలో 90వేల ఇండ్లు మాత్రమే మంజూరు చేసిందని, దానిలో నిర్మించింది 60వేలు,మొండి గోడలతో ఉన్నవి 30 వేల ఇండ్లు మాత్రమేనని, ఇప్పటికే ఆ దర్శనం అలాగే ఉందని తెలియజేశారు. ఎందుకని డబల్ బెడ్ రూమ్ లు ఇల్లు కట్టించలేదు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వడం కూడా తెలియదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో 5.65 లక్షల రేషన్ కార్డ్ నన్ను పంపిణీ చేశామని,ఒక వ్యక్తికి 6 కేజీల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో ఎవరికి వాళ్లు అభివృద్ధి చెందారే తప్ప, కమిషన్ కోసం కక్కుర్తి పడ్డారని, పింక్ కలర్ తప్ప వాళ్ళకి ఏమీ కనపడలేదని, కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా గ్యాస్ రేట్లు పెంచుకుంటూ పోతే,పేద ప్రజలపై భారం పడకూడదని గ్యాస్ ధర ఎందుకు తగ్గించలేదు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ..500 గ్యాస్ ఇస్తుంటే ఆనాడు ఎందుకు తగ్గించలేదని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నిరుపేదలకు 10 లక్షలు ఉచిత వైద్యానికి అందిస్తుంటే,ఆనాడు ఎందుకు ఏర్పాటు అమలు చేయలేదని, బిజెపి రాష్ట్రాలలో కూడా సన్నబియ్యం అమలు చేయలేదు,కానీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యాన్ని అందిస్తుంటే ఆనాడు మీరెందుకు అందించలేదని ఆ పార్టీపై మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, రాబోయే కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉన్నతమైన స్థానాన్ని కల్పిస్తుందని, వాళ్లు ఆదర్శంగా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్,పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ స్వేచ్ఛగా ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉందని,కలర్స్ తో పని లేకుండా అందరికీ సంక్షేమం అందిస్తుందని తెలియజేశారు. గత ప్రభుత్వ కాలంలో అప్పులు ఊబిలో ఉంచినా, వాళ్లు అమలు చేసిన పథకాలను అమలు చేస్తూ, ఎక్కడ డోకా లేకుండా కొత్త పథకాలతో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వాన్ని అభివృద్ధి దశలో ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. బెల్ట్ షాపులు మేము పెట్టలేదు,సన్న బియ్యం రేషన్ షాపులను పెంచాం అని, పేదోడికి సన్న బియ్యం తో బుక్కెడు బువ్వ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఆనాటి ప్రభుత్వం ఎలక్షన్లు వస్తేనే డబల్ బెడ్ రూమ్ ఇల్లు బొమ్మ చూపించే వారని, బొమ్మ బొమ్మ లాగే మిగిలిపోయేదని అలా ప్రజలను మభ్యపెట్టి, వాయబాటలతో గెలిచి పరిపాలన సాగించారన్నారు. ఇవన్నీ రాష్ట్ర ప్రజల చూసి తట్టుకోలేక ఇష్టమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నారని, అయినా ప్రతిపక్షం తీరు మారక విమర్శలు చేయటం తగదని, అభివృద్ధిని చూడలేక ఏం మాట్లాడుతున్నారు వాళ్లే తెలుసుకోవాలని అన్నారు. అనంతరం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ ఒక మహిళగా ఉన్నతమైన స్థానంలో ఉన్నానని,అలాగే ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ మహిళగానే ఉన్నారని మహిళలు చదువుకుంటే కుటుంబం మొత్తం ఉన్నతమైన స్థితిలో ఉంటుందని,మహిళలు ఆర్థికంగా బలోపేతంగా ఉంటే ఆ కుటుంబం ఉన్నతమైన స్థానంలో ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలక్షన్ హామీలు భాగంగా అన్ని హామీలను అమలు చేస్తున్నారని, కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దటమే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. నియోజకవర్గంలో పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ సంవత్సరానికి కేవలం 12 ఇల్లు మాత్రమే కట్టించిందని,తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంకా కావాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరగా మరో 1500 ఇండ్లు అందిస్తానని తెలిపారు.1980 సంవత్సరంలోనే డ్వాక్రా గ్రూపులను స్థాపించింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలను, చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్ గౌడ్,తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్,5 మండలాల మండల పార్టీ అధ్యక్షులు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కమల్ పాషా , గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,ఇమ్మినేని ప్రసాద్,దొడ్డ శ్రీనివాసరావు, తోట సుజల రాణి,తుళ్లూరు బ్రహ్మయ్య,చింతలపాటి సత్యనారాయణ, చల్లగుండ్ల కృష్ణయ్య, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఐకెపి సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.